మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# మద్దిమడుగు అంజన్న సన్నిధిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల దంపతులు..



ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

**పదర,ఏప్రిల్ 07 ప్రభాతవార్త :** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గురువారం మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీపబ్బతి ఆంజనేయస్వామి వారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా. గువ్వల బాలరాజు, జిబిఆర్ చారిటబుల్ ట్రస్టు ఛైర్‌పర్సన్ అమల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగావారికి ఆలయ లాంఛనాలతో అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ ప్రాంత ప్రజలకు ఆంజనేయస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ ఆవరణలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు దంపతులను ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ డా. విష్ణుమూర్తి, జడ్పీటిసి రాంబాబు, మండల అధ్యక్షుడు జగపతిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్లు డా. లింగాచారి, శంకర్ మాదిగ, ఆలయ కమిటి డైరెక్టర్లు, సర్పంచ్, ఉపసర్పంచ్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు ట్యాంకర్‌తో నీరు పట్టాలి:కలెక్టర్



మొక్కలకు నీరు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు మున్సిపాలిటీ ట్యాంకర్ తో నీరు పట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని రోడ్ల వెంట మొక్కలకు వాటర్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ మున్సిపల్ ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీరు పట్టారు. పట్టణంలో పచ్చదనం వెల్లి విరిసేలా ప్రతి మొక్కను కుటుంబ సభ్యులుగా పోషించుకోవాలని కలెక్టర్ సూచించారు. అధికారులు మున్సిపాలిటీ సిబ్బంది మొక్కల పెరుగుదలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ విక్రంసింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదు:ఎస్‌పి కె.సృజన





జిల్లా ఎస్పీ సృజన

**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 07 ప్రభాతవార్త :** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఏప్రిల్ 7వ తేదీ నుండి మే 6 వరకు జోగులాంబ గద్వాల జిల్లావ్యాప్తంగా నిషేధిత ఆజ్ఞలను జారీ చేసినట్లు జిల్లా ఎస్పీ కె. సృజన ఒక ప్రకటనలో తెలిపారు. 1861 పోలీస్ చట్టం రూల్ 30లోని నిబంధనల మేరకు నిషేధాజ్ఞల సమయంలో డిఎస్పీ లేదా ఎస్పీ స్థాయి అధికారి నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే ఆయుధాలు, పేలుడు సామాగ్రి, కర్రలు వంటివి తీసుకువెళ్లడం నిషేధమని,రోడ్లు,పబ్లిక్ స్థలాలలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించడం, సమూహాలుగా ఏర్పడటం వంటివి నిషేధం అని తెలిపారు. లౌడ్ స్పీకర్లు, డీజెల ద్వారా సందేశాలు ఇవ్వడం,మైకులు వినియోగించడం, ఏదైనా సంస్థలు వాహనాలకు పబ్లిక్ అడ్రస్ సిస్టం లేదా హారన్లను వినియోగించడం నిషేధమని ఎస్పీ వెల్లడించారు. ఎవరైనా నిషేధాజ్ఞలను ఉల్లంఘించినట్లయితే 1861 పోలీస్ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని ఎస్పీ వెల్లడించారు. అయితే పై నిషేదాజ్ఞల నుండి విధులలో ఉన్న పోలీస్ అధికారులు, మిలిటరీలో పనిచేసే వారు, హోంగార్డులు, ముందస్తు అనుమతి పొందిన అంతిమ యాత్ర ర్యాలీలకు మినహాయింపు ఇచ్చినట్లు ఎస్పీ పేర్కొన్నారు. పై ఉత్తర్వులు ఏప్రిల్ 7వ తేదీ నుండి మే నెల 6వ తేదీ సాయంత్రం 6 గం.ల వరకు అమలులో ఉంటాయని ఎస్పీ వెల్లడించారు.

## బాధితులకు అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం..

**-ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**



సీఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం బాధితులకు బాసటగా నిలుస్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు వైద్య ఖర్చులను, ప్రమాదవశాత్తు చనిపోతే కుటుంబాలకు ప్రభుత్వం చేయూత నందించడం హర్షదాయాకమని ఆయన అన్నారు. కల్వకుర్తి పూర్వపు నియోజకవర్గ పరిధిలోని కె.పద్మకు మంజూరైన రూ.30 వేలు, తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బి. పల్లవికి మంజూరైన రూ.48,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని క్రైస్తవ సోదరీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన కిరణ్‌గౌడ్ ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికులు ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి కిరణ్‌గౌడ్‌ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఎమ్మెల్సీ వెంట నాయకులు బాలరాజ్‌గౌడ్, ఉమాపతి, రమేష్ తదితరులు ఉన్నారు.

# బావోజీ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు..!



- దేశంలోని లంబాడీలకు ఒకరు సేవాలాల్ మహరాజ్ మరొకరు లోకమాసంద్ ఆరాధ్యులు
- రూ.50 లక్షల వ్యయంతో గిరిజన అతిథి గృహానికి శంకుస్థాపన
- రాష్ట్ర ప్రభుత్వం జాతరగా జరుపుకునేవిధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు..
- జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందుల్లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు ..
- బ్రిడ్జి సమీపంలో ఒక చెక్‌డ్యాం నిర్మించే విధంగా చర్యలు: రాష్ట్ర ఆబ్కారిశాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్



స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న మంత్రి



పూజలు నిర్వహిస్తున్న మంత్రి , ఎమ్మెల్యే



గిరిజన అతిథి గృహానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం జాతరగా జరుపుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని రాష్ట్ర ఆబ్కారిశాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలం తిమ్మారెడ్డిపల్లిలో నెలకొని ఉన్న లంబాడీల ఆరాధ్య దైవం గురులోక్‌మాసంద్ మహరాజ్ జాతర సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డితో కలిసి స్వామి లోకమాసంద్, కాళికామాత దర్శనం చేసుకున్నారు. అనంతరం రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న గిరిజన అతిథి గృహానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలోని లంబాడీలకు ఒకరు సేవాలాల్ మహరాజ్ మరొకరు లోక్‌మాసంద్ ఆరాధ్యులని అన్నారు. లోక్‌మాసంద్ జాతరకు దేశం నలుమూలల నుండి విచ్చేస్తారని తెలిపారు. జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పకడ్బందీగా ఏర్పాట్లు చేశారన్నారు. శాశ్వత ప్రాతిపదికగా తాగునీరు, 50 మరుగుదొడ్లు, ఇతర పారిశుద్ధ్య పనులు సజావుగా నిర్వహించారన్నారు. ఇంతకు ముందు ప్రభుత్వాలు గిరిజనులకు ప్రలోభాలు పెట్టారు తప్ప ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వచ్చాక తమ తండా తమ రాజ్యం చేస్తూ తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం జరిగిందన్నారు. గిరిజనుల సామాజిక ఆర్థికాభివృద్ధికి విద్య, వైద్యం, రాజకీయ గౌరవం కల్పిస్తుందని చెప్పారు. గత సంవత్సరం ప్రారంభోత్సవం చేసుకున్న బ్రిడ్జి, మద్దూరు నుండి మైసమ్మ వరకు డబుల్ రోడ్డు, అతిథిగృహం పనులు త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా బ్రిడ్జి సమీపంలో ఒక చెక్‌డ్యాం నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.పేదలు కళ్యాణం చేసుకునే విధంగా ఇక్కడే ఒక స్టేజీతో పాటు షెడ్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆలయ కమిటిని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం జాతర సమయంలో వచ్చిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈసారి తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్‌లైట్లు, పారిశుద్ధ్యం తదితర అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయడం జరిగిందన్నారు. తెలంగాణ లంబాడీలు మాత్రమే కాకుండా రాజస్థాన్, కర్ణాటక, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రూ. 6కోట్లతో శంకుస్థాపన చేసిన బ్రిడ్జి 6 నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక గిరిజన నాయకుడు బాల్‌సింగ్ మాట్లాడుతూ బావాజీ జాతరను రాష్ట్ర జాతరగా ప్రకటించాలని, అదేవిధంగా ఇక్కడ తండాలకు వస్తున్న రోడ్లను డబుల్ రోడ్ చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు 500ల గదుల కాటేజ్‌ల నిర్మాణం చేయాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, పాలమూరు యూనివర్సిటీ విసి లక్ష్మీకాంత్ రాథోడ్, మార్కెటింగ్ ఛైర్మన్ వీరారెడ్డి, స్థానిక సర్పంచ్ మణెమ్మ, ఎంపిపి, జడ్పీటిసి, ఆలయ కమిటి అధ్యక్షుడు గోపాల్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను సహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలి..

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



పేద ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాక్ పంపిణీ చేస్తున్న మంత్రి, కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాత వార్త:** రంజాన్ పండుగను సహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రంజాన్ గిఫ్ట్ ప్యాక్ పంపిణీ కార్యక్రమానికి మంత్రితో పాటు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని పండుగలను సమానంగా గౌరవిస్తూ సముచిత స్థానం కల్పించిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను జరుపుకోవడానికి దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగకు పేద ముస్లిం సోదరులకు దుస్తులు పంపిణీ చేస్తుందని అన్నారు. అన్ని పండుగలను సమానంగా గౌరవిస్తూ ప్రభుత్వం ముందుకు పోతుందనిఅన్నారు. ఈ సందర్భంగా వంద మందికి రంజాన్ గిఫ్ట్ ప్యాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మెన్ రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్లెం ఎక్కడ..?

- ఇసుక దందాను ఆపేవారే లేరా..?
- జిల్లాలోని పెద్దపెద్ద వాగుల్లో భారీగా తవ్వకాలు..
- నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళ ఇసుక రవాణా..
- ప్రతి ట్రాక్టర్ పై మామూళ్లు .. ?
- నష్టపోతున్న కొనుగోలుదారుడు..

ఇసుక అక్రమ రవాణా గుట్టగా సాగిపోతుంది. అనుమతులతో పనిలేదు. అడ్డంగించే నాథుడే లేడు..ఇసుక వ్యాపారులు ఆడిందే ఆట..పాడిందే పాట..అన్నట్టుగా తవ్వకాలు జరుగుతున్నాయి, ఖాళీ స్థలిల్లో నిల్వ ఉంచి మరీ అమ్ముకుంటున్నారు. పెద్దపెద్ద వాగులతో పాటు జిల్లా సమీపంలోని గ్రామాల నుండి ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా కొనసాగుతోంది. నెలవారీ మామూళ్లు తీసుకొని అధికారులు అటువైపు వెళ్లడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.'



పెద్దమందడి మండలం బుర్రవాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** జిల్లాలో ఇసుక దందాకు అడ్డుకట్ట వేసేవారే కరువయ్యారు. రెవెన్యూ యంత్రాంగం, పోలీసులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ఈ అక్రమ వ్యాపారం మూడు ట్రాక్టర్లు, ఆరు ట్రిప్పులు" గా సాగుతోంది. జిల్లాలోని మదనాపురంలోని ఊకచెట్టు వాగు, పెబ్బేరు మండలంలోని శాఖాపూర్ వాగు, పాన్‌గల్ మండలంలోని చిక్కెపల్లి వాగు, తెల్లరాళ్లపల్లి వాగు, పెద్దమందడి మండలంలోని చిలకటోనిపల్లి వాగు, మనిగిల్ల వాగుతో పాటు వీపనగండ్ల, వనపర్తి మండలంలోని పలు వాగులనుంచి రాత్రి,పగలు అనే తేడా లేకుండా ఇసుకను తరలిస్తున్నారు.

### వ్యాపారులకే ఆదాయం..

ఇసుకవ్యాపారులు ఒక్క ట్రిప్పు ఇసుకను రూ.4వేల నుంచి రూ.5వేల వరకు అమ్ముతున్నారు. ఒక ట్రాక్టర్ ఇసుకకు రెవెన్యూ అధికారులకు రూ.500, పోలీసులకు రూ.500 ముట్టజెపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని పలువాగుల్లో ఉన్న ఇసుకను ప్రభుత్వం వేలం వేసి అమ్మితే కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ఒక వేళ ఆంక్షలు ఎత్తివేసిన ప్రజలకు సులువుగా ఇసుక దొరుకుతుంది. దీని వల్ల ఇసుక కొనాలనుకునే వారికి ఒక్కో ట్రిప్పుకు రూ.2వేల వరకు వినియోగదారులకు ఆదా అవుతుంది. అలా చేయకుండా అధికార యంత్రాంగం వ్యవహరిస్తున్నట్లు తీరు వల్ల కేవలం వ్యాపారులకు మాత్రమే అనుకూలంగా, ఆదాయ వనరుగా మారింది.

### చూసీచూడనట్లు వ్యవహారం..

జిల్లాలో ఇసుకాసురులు కావాల్సినంత ఇసుకను అక్రమంగా తవ్వుకుపోతూ ప్రభుత్వానికి, పర్యావరణానికి నష్టం కలిగిస్తున్నా జిల్లా అధికార యంత్రాంగం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తోంది. అడ్డగోలు ఇసుక రవాణాపై జిల్లాలో అధికార పార్టీ నేతలకు ప్రభుత్వ యంత్రాంగం తలొగ్గిందనే అనుమానాలు సాధారణ ప్రజల్లోనూ వ్యక్తమవుతోంది. ఇటీవల జిల్లాలో ఎక్కడ అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసిన సంఘటనలు లేవు. పోలీసులు. రెవెన్యూ అధికారుల కళ్ల ముందు నుంచి ఇసుక తరలివెళ్తున్న పట్టించుకోవడం లేదు.

### ఎంతమంది ఫిర్యాదు చేసిన..

మదనాపురంలోని ఊకచెట్టు వాగు, పెబ్బేరు లోని శాకాపూర్ వాగుతో పాటు జిల్లాలోని పలు మండలాల్లో వాగుల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని దీనిని వెంటనే నిలిపివేయాలని పలువురు గ్రామస్థులు అధికారులకు ఇటీవల చాలాసార్లు ఫిర్యాదు చేశారు. ఇసుక తవ్వడం వల్ల గ్రామాల్లో భూగర్భ జలం పోయి పొలాలు ఎండిపోతున్నాయి. నీటికోసం కష్టాలు పడాల్సి వస్తోందని చెబుతున్నా.. ఇప్పటి వరకు అక్రమార్కులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

# మహబూబ్‌నగర్ మరింత అద్భుతంగా రూపుదిద్దుకోవాలి..

- ఆంజనేయుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలి
- హైదరాబాద్ మణికొండ... మహబూబ్‌నగర్‌లో పాలకొండ
- అభయాంజనేయస్వామి రథోత్సవం సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్



రథోత్సవంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్





ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త :** ఆంజనేయుని దివ్యాశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు జరగగా ఇవాళ ఆ అభయాంజనేయుని రథోత్సవం కన్నుల పండువగా జరిగిందని మంత్రి పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున స్థానిక పాలకొండలో జరిగిన అభయాంజనేయస్వామి రథోత్సవంలో భాగంగా దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. హోమం, హారతి,స్వామివారి ఊయల సేవ అనంతరం అభయాంజనేయస్వామి రథోత్సవాన్ని మంత్రి ప్రారంభించారు. పురవీధుల గుండా సాగిన రథోత్సవంలో పాల్గొన్నారు. బాణాసంచా వెలుగులతో రథోత్సవం కన్నుల పండువగా సాగింది. స్థానికులతో కలిసి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. గురువారం దేశమంతా హనుమాన్ జయంతి వైభవంగా జరగగా ఇవాళ తెల్లవారుజామున వందల ఏళ్ల చరిత్ర ఉన్నపాలకొండ అభయాంజనేయస్వామి రథోత్సవం వైభవంగా జరుగుతోందని తెలిపారు. ప్రజలంతా తెల్లవారుజామునే రథోత్సవానికి పెద్ద ఎత్తున హాజరయ్యారన్నారు. ఒకప్పుడు పాలకొండ అంటే ఎవరికి తెలియదు. ఓ మారుమూల గ్రామంగా ఉండేదని ఇప్పుడు చెంతనే జాతీయ రహదారి, సమీపంలోనే బైపాస్, వీరి పరిధిలోనే కలెక్టరేట్ నిర్మాణంతో ఎంతో డిమాండ్ ఏర్పడిందన్నారు. ఒకప్పుడు ఎంతో వెనకబడి, మారుమూల గ్రామంగా ఉన్న పాలకొండ నేడు హైదరాబాద్‌లో సైతం కుగ్రామంగా ఉండి ఎంతో అభివృద్ధి చెందిన మణికొండను తలపిస్తోందని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్‌లో మహబూబ్‌నగర్ ఇంకా అద్భుతంగా అవ్వాలని,అభయాంజనేయస్వామి దివ్యాశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఐకమత్యంతో జీవించాలని ప్రార్థిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కొరమోని నర్సింహులు, స్థానిక కౌన్సిలర్ మూస నరెందర్, బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు ఆంజనేయులు, శ్రీశైలం, మాణిక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సంగంబండ లెవల్ కాల్వను పరిశీలించిన ఎమ్మెల్యే



సంగంబండ లెవల్ కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని సంగంబండలో లెవల్ కెనాల్ ద్వారా పొలాలకు నీటి సరఫరాపై శుక్రవారం మధ్యాహ్నం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. లో లెవల్ కాల్వకింద దాదాపు 2 వేల ఎకరాల యాసంగిలో రైతులు వరిసాగు చేశారు. పంట చేతికి వచ్చే సమయాన నీరందక రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దృష్టికి రైతులకు తీసుకెళ్లగా పంటని రక్షించేందుకు ప్రత్యేకంగా మోటార్లను బిగించి లో లెవల్ కాల్వకు నీటి సరఫరా ఏర్పాటు చేశారు. వాటిని పరిశీలించడానికి శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీకి వెళ్లారు. చిట్టెం నర్సిరెడ్డి సంగంబండ రిజర్వాయర్‌లో లెవల్ 13వ ప్యాకేజీ కింద నెడుగొమ్ము, వర్కూరు కాల్వ చుట్టుపక్కల గ్రామాలలో దాదాపు రెండు వేల ఎకరాల్లో యాసంగి వరి పంటను రైతులు సాగు చేసుకున్నారు. వరిపంట చేతికి వచ్చే సమయంలో సంగంబండ రిజర్వాయర్లు నీటిమట్టం తగ్గిపోవడంతో కెనాల్ కాల్వలకు తూములు నీరు అందకపోవడంతో రైతులు ఆందోళన పడ్డారు. వరిపంట గింజ పట్టే సమయాన వరిపంటకు నీరు అందించకుంటే వరిపంట తాలుగా మారే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని రైతులు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రైతుల పరిస్థితి గమనించిన ఎమ్మెల్యే లో లెవల్ కాల్వను మరమ్మతులు చేసి ప్రత్యేకంగా 16 ఆస్పవర్‌తో కూడిన రెండు మోటార్లను రిజర్వాయర్‌లో ఉంచి లో లెవల్ కాల్వలకు నేరుగా పంపింగ్ చేయడం జరిగింది. ఈ పనులు ఎలా జరుగుతున్న విషయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రైతులను కలిసి మాట్లాడుతూ ఎప్పుడు తను అండగా ఉంటానని వారికి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా నేరుగా కలవాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి రైతులతో చెప్పారు. కార్యక్రమంలో నేరడుగొమ్ము సర్పంచ్ అశోక్‌గౌడ్, పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, రామలింగం, ప్రాజెక్టు అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ..

**-అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**దేవరకద్ర, ఎప్రిల్ 07 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందు లో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వ హించారు. అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని



పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన..**

దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజా..

**వెల్దండ,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో ఎంపీ రాములు రూ.5లక్షల నిధులతో శుక్రవారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సర్పంచ్ జయమ్మ పర్వతాలు, ఎంపీటీసీ గుత్తి వెంకట య్యలు భూమి పూజా చేసి పనులను ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎంపీ పోతుగంటి రాములు సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభి



వృద్ధి చేస్తామన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగమ్మ, బీఆర్ఎస్ నాయకులు వెంకట్రావు, గున్నెళ్ల శ్రీనివాస్, మహేందర్, అంతయ్య, మల్లేష్, శ్రీనివాసులు, దుబ్బ కృష్ణయ్య, దుబ్బ లక్ష్మయ్య, జగదీశ్వర్, అంజయ్య, జయరాం తదితరులు ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి..

**-టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్**

**కల్వకుర్తి, ఏప్రిల్ 07 ప్రభాతవార్త:**టీడీపీ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరా బాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి యాదిలాల్ ఆధ్వ ర్యంలో కల్వకుర్తి నియోజకవర్గ ముఖ్య కార్యక ర్తలతో పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి



తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా అనాడు పార్టీ చేసిన సేవ లను ప్రజలకు తెలియజేయాలన్నారు. కూడు, గూడు, గుడ్డ, విద్య, ఆరోగ్యం, అభివృద్ధి అనే నినాదంతో పుట్టిన పార్టీ టీడీపీ పార్టీ అన్నారు. రాబోవు ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకొ ని రావాలన్నారు. అంతకు ముందు పార్టీ అధ్యక్షులును నియోజకవర్గ కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో నాయకులు పూరి వజ్రలింగం, కండె సత్యంతో పాటు నియోజకవర్గ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## తండాకు బీటీ రోడ్డు మంజూరు పట్ల హర్షం..

**వనపర్తి ప్రతినిధి(పెబ్బేరు),ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** కంచిరావుపల్లి తాండాకు బీటీ రోడ్డు మంజూరు కావడం పట్ల మున్సిపల్ ఎద్దుల కరుణ శ్రీ సాయి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిధులతో 4.50కిమీ పొడవు(ఎన్‌హెచ్ 44 రోడ్డు నుండి ఫిషరీష్ కాలేజ్ పక్కనుండి కంచిరావుపల్లి



తండా వరకు)3కోట్ల 45లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మితమవు తున్న సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సెన్ ఎద్దుల కరుణ శ్రీసాయినాథ్ ఆధ్వర్యంలో మంత్రి నిరంజన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కంచిరావుపల్లి తాండా సర్పంచ్ గోపెమ్మ, రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలు తెలుసుకొని వారి సమ స్యలు తీరుస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కర్రె స్వామి, కౌన్సిలర్ మేకల సుమతి ఎల్లయ్య యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు, నాయకులు నయక్, బాలస్వామి, శేఖర్ గౌడ్, మేఘరెడ్డి, సురేష్, శ్రీను, పెబ్బేరు పట్టణ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## గీసుగండి చెంచు పెంటలో పర్యటించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే

**గువ్వల బాలరాజు, చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ గువ్వల అమల**

**పదర,ఏప్రిల్ 07 ప్రభాతవార్త :** నల్లమల అటవి ప్రాంతం, కృష్ణానది ఒడ్డున ఉన్న మండల పరిధిలోని గీసుగండి చెంచుపెంటను ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మె ల్యే గువ్వల బాలరాజు, జిబిఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ గువ్వల అమలు గురువారం రాత్రి కాలినడకన చెంచు ప్రజల మధ్యకు వెళ్లి వారి బాగోగులు తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా వారు చెంచులను ఆప్యాయంగా



పలక రించారు. గీసుగండి చెంచుపెంటలో నివసిస్తు న్న 40 చెంచు కుటుంబాలకు ఒక సంవత్స రంపాటు వారికి కావాల్సి న నిత్యావసర సరు కులు అందజేస్తానని తెలియజేశారు. త్రాగునీటికి ఇబ్బంది లేకుండా కృష్ణానది నుండి చెంచుపెంట వరకు కావాల్సిన పైప్‌లైన్, ఇంజిన్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. చెంచులు గీసుగండి ప్రాంతంనుంచి అచ్చంపేట వస్తే వారికి నివసించడానికి 40 కుటుంబాలకు ఇళ్లు కట్టిస్తామని తెలిపారు. ఈప్రాంతానికి వచ్చి చెంచులను కలిసి వారితో గడపడం గొప్ప ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పదర జడ్పీటిసి రాంబాబునాయక్, మండల అధ్యక్షులు జగపతిరాజు, జడ్పీటిసి రాంబాబు, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, డిప్యూటి సర్పంచ్ అంజయ్య, మద్దిమడుగు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు, ఇప్పలపల్లి సర్పంచ్ తారాసింగ్, మధు, ఈశ్వరయ్య, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గువ్వలదిన్నె గ్రామంలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త :** గతనెల 17 నుండి ఈనెల 6 వరకు కొనసాగిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. మార్చి 17 ఏప్రిల్ 6 వరకు కొనసాగిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగస్వాములై కృతనిశ్చయంతో నడిగడ్డ బహుజన నాయకత్వాన్ని బలపరిచేందుకు 21 రోజులపాటు 114 గ్రామాల మీదుగా 400 కి.మీ. వరకు పాదయాత్రలో భాగస్వాములై ఎన్నో ఆటు పోట్లను కూడా ఎదుర్కొని వెనుకడుగు వేయకుండా ఈ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ పేద వర్గాల మేలుకోసం గద్వాల కోటపై బహుజన జెండాను ఎగురవేయడం కోసం కృషి చేస్తూ,తమ వెంట నడిచిన పాదయాత్ర సభ్యులకు, అలాగే ఈ పాదయాత్రకు సంబంధించిన వార్తా సమాచారాన్ని ఆయా పత్రికల్లో ప్రచురించి సహకరించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రకు మొదటి నుండి చివరి వరకు సహకరించిన పోలీస్ శాఖ సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

**గువ్వలదిన్నె గ్రామంలో జరిగిన దాడిని ఖండిస్తున్నాం...**

గద్వాల పట్టణంలో గురువారం రాత్రి జరిగిన నడిగడ్డ ఆత్మగౌరవ



గురువారం రాత్రి కెటిదొడ్డి గ్రామంలో ఇంటిపై దాడి చేసి ఇంటి తలుపులు పగులకొట్టిన దృశ్యం

పాదయాత్ర ముగింపు భారీ బహిరంగ సభ సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన జన సంద్రాన్ని చూసి దశాబ్ద కాలంపాటు నడిగడ్డలో పాలిస్తున్న ఈ పాలకులు జీర్ణించుకోలేక కెటి దొడ్డి మండలంలోని గువ్వలదిన్నె గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు అంజిరెడ్డి అనే వ్యక్తి నాగరాజు ఇంటి తలుపులు

**నడిగడ్డ హక్కుల పోరాట**
**సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్**

పగులకొట్టడమే కాకుండా ఇంట్లో ఉన్న వస్తువులన్ని కూడా బయటకు విసిరేసి చెల్లా చెదురు చేసిన సంఘటన గువ్వలదిన్నె గ్రామంలో చోటు చేసుకుంది. నాగరాజును చంపేస్తామని భయాందోళనకు గురిచేసి ఏకంగా ఇంటిపై దాడిచేయడం హేయమైన చర్యగా భావిస్తూ, నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ అన్నారు. కావున గువ్వలదిన్నె గ్రామంలో నాగరాజు ఇంటిపై దాడిచేసిన అధికార పార్టీ నాయకుడు అంజిరెడ్డిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, నాయకులు రంగస్వామి, అవనిశ్రీ, ఆలూరు వెంకట్రాములు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, కార్యదర్శి తిమ్మప్ప, సహాయ కార్యదర్శి చిన్నరాముడు, తిరుమలేష్, ఎల్లేష్,తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# పోషకాల్లో మిన్న....చిరుధాన్యాలు..!

- **మిల్లెట్స్ వైపు ప్రజల దృష్టి..**
- **పోషణ్ పక్వాడలో మిల్లెట్స్ ప్రధాన్యాత తెలిపే కార్యక్రమాలు**
- **పోషకాల దిట్ట చిరుధాన్యం**

**దేవరకద్ర,ఎప్రిల్07 ప్రభాతవార్త:** నిరుపేదల ప్రధాన ఆహారంగా ఉన్న మిల్లేట్స్ ఇప్పుడు ఆరోగ్యంపరంగా అందరికి అవసరమయ్యాయి.దశాబ్దాల పాటు వాటికి దూరమై కోల్పోతున్నవేమిటో గుర్తించి ఇప్పుడు వాటి వినియోగం పెంచడానికి ప్రభుత్వాలు విస్తృత ప్రధాన్యం ఇస్తున్నాయి.అందులో భాగమే భారత విజ్ఞప్తి



పోషణ్ పక్వాడ సమావేశంలో ప్రసంగిస్తున్న యంపీపీ(ఫైల్)

తో ఐక్యరాజ్యజమితి 2023ను చిరుధాన్యాల సంవత్సరంగా ప్రక టించింది. విశ్వవేధికపై గుర్తిస్తే సరిపోదని ప్రజల్లో అవగాహన పెరుగాలని కేంద్రం శాఖల వారిగా కార్యక్రమాలను చేపడుతుంది. అందులో భాగంగానే అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ్ పక్వాడలో మిల్లెట్స్ ప్రధాన్యాత తెలిపే కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇదివరకు సేంద్రీయ సాగు,ప్రవేటుకే పరిమితమైన చిరుధాన్యాల విషయం ప్రభుత్వ పరిదిలోకి రావడంతో ప్రజావసర అంశంగా మారింది.నేటి జీవనశైలి వ్యాధులను నిలువరించే సమతుల,పోషక విలువలున్న ఆహారం వైవిద్యం పాటించాలని ప్రచారం చేస్తున్నారు.

**13 రోజుల పాటు కార్యక్రమాలు..** స్త్రీ శిశు సంక్షేమశాఖ అధ్వర్యంలో గత నెల 20 నుండి ఈ నెల3 వరకు దాదాపు 13 రోజుల పాటు ఈ పోషణ్ పక్వాడ నిర్వహించారు.ఇందులో ముఖ్యంగా సిరిధాన్యాలపై అవగాహన కల్పించారు.8రకాల మిల్లెట్స్‌తో చేసుకొనే వంట పుస్తకం ఒకటి భారత మిల్లెట్స్ పరిశోధన సంస్థ వెబ్‌సైట్‌లో ఉంది.అందులోని రకాలను ఈ అవగాహన కార్యక్రమాలలో పరిచయం చేశారు.

**ఆరోగ్య ప్రయోజనాలు..** మనం తీసుకొనే ఆహారంలో బియ్యం,గోధుమ ఎక్కువ పాళ్లు ఉంటుంది.వీటి స్థానంలో పోషకాలు మెండుగా ఉండే చిరుధాన్యాలు తినడం వల్ల అనేక విటమిన్లు,ప్రోటీన్లు,ఖనిజ లవణాలు అభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. రక్తం వృద్ధికి,ఎదుగుదల,రోగనిరోదకశక్తి,జీవక్రియ మెరుగు సహా శరీరాన్ని సమర్థవంతంగా పనిచేయించగానికి అవసరమైన పోషక విలువలు అవి అందిస్తాయి.

**ఒక రోజులో కాదు..** రాత్రికి రాత్రి ప్రజలంతా మిల్లెట్స్ వైపు మారడం అసాధ్యం.అందుకు అవసరమైన దిగుబడులు లేవు.అందుకే ప్రతి రోజు భోజనంలో చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలంటున్నారు.క్రమంగా వీటి వినియోగం పెంచాలని కూడ నిపుణులు సూచిస్తున్నారు కూడ.

**అవగాహన అవసరం..** చిరుధాన్యాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉంది. అప్పుడు వాటి వల్ల ప్రజలకు లాభాలు తెలుస్తాయి.ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాలలో మాత్రమే వాటి గురించి అవగాహన కల్పిస్తున్నారు.గర్భిణులు, బాలలు, తల్లులకు వీటి ద్వారా సమకూరే పోషకవిలువలను వారికి వివరిస్తున్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే..

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్, మండల పరిధిలోని వివిధ గ్రామాల సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా మొహ్మద్ అలియాస్, ఎండి ఆసిఫ్‌కు చికిత్స నిమిత్తం రూ. 60 వేల చెక్కును పద్మమమ భర్త రామన్‌గౌడ్‌కు 45500, శివన్న తండ్రి రామబ్రహ్మంకు రూ. 36000, సుదర్శన్ తండ్రి మహాలింగంకు రూ. 34000, శ్రీనివాస్‌రెడ్డి తండ్రి బల్‌రెడ్డికి రూ. 24000లు క్రిష్ణ తండ్రి నారాయణకు రూ. 20000, రాముడు,నవనీతలకు రూ. 20,000లు, బీసన్నకు రూ. 19



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

వేల చెక్కులను అందజేశారు. ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఆసుపత్రిలో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న వారికి లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బి.ఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుబాన్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, వైస్ ఎంపిపి దామోదర్, ఎంపిటిసి శంకర్‌గౌడ్, సర్పంచ్ సత్యంరెడ్డి, కౌన్సిలర్ శ్రీను, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, కెటిదొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, గద్వాల మండల యూత్ అధ్యక్షుడు వేణు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, శ్యామ్, యుగంధర్‌గౌడ్, భగీరథ వంశీ, రెహమాన్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు, హరీష్, వీరేష్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి..

**బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్.. పెబ్బేరులో ఖగహలో బీసీ..ఛలో వనపర్తి" పోస్టర్ ఆవిష్కరణ..**

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** ఈనెల 9వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరుగనున్న బీసీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పెబ్బేరులో బీసీ నాయకులతొ కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బీసీలపై దాడులు ఎక్కువయ్యాయని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టించి వేధించడం ఫ్యాషన్‌గా మారిందని అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటూ జెండాలు మోసే కార్యకర్తలుగా, జిందాబాద్ లు కొట్టే కూలీలుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రశాంతంగా ఉన్న వనపర్తిని



పోస్టర్ విడుదల చేస్తున్న రాచాల, నాయకులు

నేడుఫ్యాక్షన్ పర్తిగా మార్చారని, గుడి భూములతో ఉమ్మడి రాష్ట్రం లో ఎంతో ఘనమైన చరిత్ర ఉన్న పెబ్బేరు సంతను కూడా కనుమరుగు చేసే కుట్ర చేస్తున్నారని, బీసీల ఆత్మగౌరవ సభ ద్వా రా నియంత ఆగడాలకు చరమగీతం పాడుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఈటల రాజేందర్ తో పాటు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, బీసీ సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, ఉద్యోగులు, మేధావులు, విద్యార్థి సంఘాల నాయకులు హాజరవుతారని తెలిపారు.బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ బీసీల ఆత్మగౌరవ సభకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇచ్చిందని, ఆత్మగౌరవ సభకు పార్టీలకు అతీతంగా బీసీ శ్రేణులంతా కలిసి రావాలపి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, సహదేవుడు, భగవంతు, అంజి నాయుడు, వెంకటస్వామి, నాగరాజు, దేవేందర్ నాయుడు, బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు మహిందర్ నాయుడు, భాను, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మోసపూరిత హామీలపై
# బహిరంగ చార్జిషీట్ వాల్‌పోస్టర్ విడుదల

**కల్వకుర్తి, ఏప్రిల్ 07 ప్రభాతవార్త:**కల్వకుర్తి బీఆర్ఎస్ మోసపూరిత హామీలపై బహిరంగ చార్జీషీట్ వాల్ పోస్టర్లను యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 2018 ఎన్నికల సమయంలో ఆమనగల్లు బహిరంగ సభ సాక్షిగా ఎన్నో హామీలు ఇచ్చారని, ఆమనగల్లు, కల్వకుర్తిలో 150 పడకల ఆసుపత్రులను చేస్తామని, డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుని పూర్తి చేసి నీరందిస్తామని, డబుల్ బెడ్‌రూం ఇండ్లు



వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

కట్టిస్తామని హామీలు ఇచ్చి ఇంత వరకు పత్తా లేకుండా పోయారని విమర్శించారు. ఇటువంటి 10 మోసపూరిత హామీలను కేంద్రీకరిస్తూ వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్నామని, ప్రతి గ్రామంలో వీటిని అతికించి బీఆర్ఎస్ మోసాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రవికాంత్‌గౌడ్, చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, మహేష్, వంశీ, శేఖర్‌గౌడ్, కృష్ణానాయక్,బాలరాజుతో పాటు పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆయకట్టుకు కోయిల్‌సాగర్ నీటిసరఫరా నిలిపివేత

**12 ఫీట్లకు తగ్గిన కోయిల్‌సాగర్ నీటిమట్టం**

**దేవరకద్ర,ఎప్రిల్ 07 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్ నుండి ఆయకట్టుకు కుడి,ఎడమ కాలువల ద్వారా నీటి సరఫరాను రెండురోజుల క్రితం సంబందిత అధికారులు నిలిపివేశారు. గత కొన్నిరోజులుగా ఆయకట్టుకు నీటిసరఫరా చేశారు.ఈవిధంగా ఆయకట్టుకి నీటిని విడుదల చేయడం ఇది 6వసారి.ఆయకట్టుకు నీటిని సరఫరా చేయడంతో ప్రాజెక్టులో నీటిమట్టం 12 ఫీట్లకు తగ్గింది.ఆయకట్టుకు నీటిని సరఫరా చేయడంతో ప్రాజెక్టులో క్రమేపి నీటిమట్టం తగ్గుతూ వచ్చింది. ఆయకట్టుకు నీటిసరఫరాను సంబందిత అధికారులు విడుతల వారిగా కొనసాగిస్తున్నారు. అయితే ఆయకట్టుకు నీటిసరఫరా చేయడంతో ప్రాజెక్టు పరిదిలోని దేవరకద్ర,మరికల్,ధన్వాడ మండలాలకు చెందిన ఆయకట్టు రైతులు ముమ్మరంగా పంటలను పండించుకొంటున్నారు.

## దేవరకద్రలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

**దేవరకద్ర,ఎప్రిల్ 07 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం క్రైస్తవసోదరులు గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా స్థానిక చర్చిలో క్రైస్తవసోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తమ యోగ క్షేమాలకోసం ఆయేసును వేడుకొన్నారు.పాస్టర్లు గుడ్‌ఫ్రైడే విశిష్టతను వివరిచారు.



వేడుకల సందర్బంగా చర్చిని శోభాయమానంగా అలంకరించా రు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రైస్తవసోదరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**కౌకుంట్లలో...**కౌకుంట్ల మండల కేంద్రంలో శుక్రవారం క్రైస్తవసోదరులు గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా స్థానిక చర్చిలలో క్రైస్తవసోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక క్రైస్తవసోదరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎంపీపీ మేఘారెడ్డి..

**పెద్దమందడి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్టూరు గ్రామానికి చెందిన కమ్మరి భాస్కర్(55) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి వెంటనే స్పందిస్తూ రూ.10 వేల ఆర్థిక సహాయం కార్యకర్తల ద్వారా అందజేశా



రు. కమ్మరి భాస్కర్ మృతికి సంతాపం తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెశేఖర్,రమేష్, తిపుతయ్య, బాల్‌రెడ్డి, సుంకరి యాదయ్య, మహేష్,సురేష్.శంకర్‌రెడ్డి, గోల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎస్సై..



**వనపర్తి ప్రతినిధి(పెబ్బేరు),ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామాపురంలో శుక్రవా రం క్రికెట్ పోటీలను ఎస్సై జగదీశ్ రెడ్డి ప్రారంభించారు. రామాపు రం ప్రీమియం లీగ్ టు క్రికెట్ పోటీలను రామాపురం గ్రామంలో శ్రీరా మనవమి, హనుమాన్ జయంతి వేడుకలను పురస్కారించుకొని బీపీఎల్-2 క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు పాటిస్తూ, దెబ్బలు తగిలించుకోకుండా ఉల్లాసంగా స్నేహాభావంతో ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామ్మోహన్ రెడ్డి, నాగరాజు, శరవయ్య, సత్యనారాయణ రెడ్డి, గోకారి, ఎమ్‌కె మూర్తి, కొండల్, చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి, గోపాల కృష్ణ, అంజి, రాజేష్ రెడ్డి, మల్లేష్, శేఖర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశా..

**ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి**

**కోయిల్‌కొండ,ఏప్రిల్ 07 ప్రభాతవార్త :** మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాలలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ ఆదుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శశికళ భీంరెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ, వైస్ ఎంపిపి బి.కృష్ణ, మండల సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



# సంత స్థలానికి శాశ్వత పరిష్కారం

● 40 సంవత్సరాల సమస్యకు పరిష్కారం..

● మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయి, వైస్ చైర్మన్ కర్రస్వామి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ పాలకవర్గం

**వనపర్తి ప్రతినిధి(పెబ్బేరు),ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన పెబ్బేరు సంత స్థలానికి శాశ్వత పరిష్కారం జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మెన్ కర్రస్వామి లు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెబ్బేరులో ప్రతి శనివారం జరిగే సంత, పెబ్బేరు అభివృద్ధికి ప్రజల జీవనోపాధికి కల్పతరువు లాంటి సంత స్థలం 40 సంవత్సరాల నుండి శ్రీవేణు గోపాల స్వామి ఆలయం పూజారుల పేరిట ఉండిందన్నారు. ఆలయం పేరిట మొత్తం 3ఎకరాల 19గుంటలు ఉండేది అన్నారు. 1982 సంవత్సరం నుండి పెబ్బేరులో కొనసాగుతుందని అన్నారు. అప్పట్లో మూడు ఎకరాల్లో సంత కొన సాగేదని వారు గుర్తు చేశారు.దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 12.28 ఎకరాల్లో సంత కొనసాగుతుందని అన్నారు. స్థలాన్ని అప్పట్లో గ్రామపంచాయితీ పేరిట చేయాలని సర్పంచులు, ప్రజలు ఎన్నో ప్రయత్నాలు చేసిన ఫలించ లేదని అన్నారు. స్థలం తమదే అంటూ పూజారులు కోర్టుకు వెళ్లారని అప్పటి నుండి కోర్టు పరిధిలో ఉన్నందున శాశ్వత అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడ్డాయని అన్నారు. ఇటీవల హైకోర్టు పూజారిల పేరిట స్థలంకు ఓఆర్‌సీ ఇచ్చిందని అన్నారు. దీంతో కొందరు ప్రభుత్వంపై, మున్సిపాలిటీ పాలకవర్గంపై స్థలం పోయిందని ప్రచారం చేశారని అన్నారు. దీంతో సంతపై ఆధారపడ్డ వ్యాపారులు, వినియోగదారులు ప్రజలు ఆందోళనకు గురయ్యారని అన్నారు. పాలకవర్గం అంతా సంత అభివృద్ధి జరగాలంటే స్థలం శాశ్వత పరిష్కారం కావాలనే ఉద్దేశంతో కృషి చేస్తునే ఉన్నామన్నారు. ఈక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి దృష్టికి పాలకవర్గం తీసుకుపోయిందని మంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారని ఆలయ పూజారులతో మాట్లాడి మున్సిపల్ పాలకవర్గం ప్రజల అభిప్రాయం మేరకు 16ఎకరాలస్థలం సంత జరగడానికి మున్సిపాలిటీకి అప్పజెప్పలని కోరడంతో ఆలయ పూజారులు అంగీకరించారన్నారు. ఇప్పటికే 12.28ఎకరాల స్థలాన్ని ఎమ్మార్వో పేరిట చేశారని, మున్సిపల్ పాలకవర్గం ప్రజల సూచన మేరకు మరో 3ఎకరాల 12గుంటలు కలిపి మంత్రి ఆదేశాలతో 16ఎకరాల స్థలం సంత జరిగేందుకు తహసిల్దార్ పేరిట చేసేందుకు పూజారులు అంగీకరించినట్లు వారు తెలిపారు. గత సంవత్సరాల నుండి సంతలో అభివృద్ధి పనులు చేపట్టాలన్న స్థలం కోర్టు పరిధిలో పూజారుల మధ్య కొనసాగుతున్నడంతో ఎలాంటి శాశ్వత అభివృద్ధి పనులు చేయాలన్న ఇబ్బందిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం 16ఎకరాల స్థలాన్ని ఎంఆర్ఓ నుండి మున్సిపాలిటీకి కేటాయించేందుకు అంగీకారం రావడంతో స్థలానికి శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. స్థలం శాశ్వత పరిష్కారానికి కృషి చేసిన మంత్రి నిరంజన్‌రెడ్డికి అంగీకరించిన ఆలయ పూజారులకు పాలకవర్గం పట్టణ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. తొందరలోనే స్థలాన్ని మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చాక శాశ్వతంగా నిరామనాలు చేపట్టి రాష్ట్రంలోనే మోడల్ సంతగా మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేస్తామని అన్నారు. పట్టణ ప్రజలు సంతకు వచ్చే వ్యాపారులు, వినియోగదారులు ప్రతి శనివారం జరిగే సంత స్థలంకు శాశ్వత పరిష్కారం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డి సహకారంతో సంత జరిగే స్థలం అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయించేందుకు పాలకవర్గం కృషి చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు పార్వతి మహేందర్‌గౌడ్, సుమతి ఎల్లయ్య, చిన్న ఎల్లారెడ్డి, నాయకులు సత్యనారాయణ, వేణు యాదవ్, సాయినాథ్, శంభు రాము, బలరాం నాయుడు, శేఖర్ గౌడ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న సర్పంచ్

**పాన్‌గల్,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బుగ్గపల్లి గ్రామానికి చెందిన కె.రంగస్వామికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం గ్రామ సర్పంచ్ రాజేశ్వరమ్మ, మాజీ జడ్పీటీసీ రామ్మూర్తి నాయుడు పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన రంగస్వామికి రూ.25,500 మంజూరయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆపద సమయంలో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థిక సహాయం బాదితులకు అందిస్తుందని అన్నారు. చెక్కును మంజూరుకు కృషి చేసిన కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంజనేయులు, డీలర్ నరసింహ, ఎస్ఎంసీ చైర్మెన్ కుమార్, వైస్ చైర్మెన్ రామకృష్ణ, బాలనాగయ్య, శేషన్న, ఆంజనేయుడు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పర్యటనకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా నిరసనలు జయప్రదం చేయండి



ఎండి.జబ్బార్, సీపీఎం జిల్లా కార్యదర్శి

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** తెలంగాణ కు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తూ, నిర్లక్ష్యం చేస్తూ వివక్షను ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేస్తుందని సీపీఎమ్ జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి లాంటి సంస్థలకు పూర్తిగా ప్రైవేటీకరణం చేయడానికి పూనుకుంటుందని, తాజాగా సింగరేణిలో మరోసారి బొగ్గు గనుల వేలానికి నిర్ణయం తీసుకుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నింటినీ ఒక్కోటిగా ప్రైవేటీకరణ చేసి కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్రపన్నుతుందని అన్నారు.బయ్యారం ఉక్కు,గిరిజన హర్టికల్చర్ యూనివర్సిటీలు, ఎన్‌టీపీసీ విద్యుత్ కేంద్రం, ఖాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఊసే ఎత్తలేడంలేదన్నారు. యూపీఏ హయాంలో మంజూరైన ఐటీఐఆర్‌ను రద్దు చేసిందని అన్నారు. కృష్ణా జలాల పంపిణీ పంచాయితీపై రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేసి రెండు నదులను తన పరిధిలోకి లాక్కుదని అన్నారు. గిరిజన వెనకబడిన ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, ఈ నేపథ్యంలో ప్రధానిమోదీ నేడు తెలంగాణ రాకను వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగానిరసలు తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి



కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి డి.మురళి

**వీపనగండ్ల,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** డా.బీ.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల 13వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రక్త దాన శిబిరాన్ని జయ ప్రదం చేయాలని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి డి.మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ మాసం మహనీయుల మాసంగా గుర్తించి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లాలోని అన్ని గ్రామాల్లో పూలే అంబేద్కర్ సందేశ్ యాత్ర నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరచామని అన్నారు. దేశంలో రాజ్యాంగానికి మనువాద శక్తులతో పెనుప్రమాదం ఏర్పడిందని,రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. దళితులపై జరిగే దాడులను అరికట్టాలని తెలిపారు. దళిత యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బంధు పథకాన్ని అమలుచేయాలని అన్నారు.

## మక్తల్ ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**మక్తల్ రూరల్,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** భగవాన్ శ్రీసత్యసాయి ఆశీస్సులతో డా.ఎల్ఎన్ సాయి చారిటబుల్ ట్రస్టు, మక్తల్ వారి సౌజన్యంతో మండటెండల్లో ప్రజల దాహార్తి తీర్చడానికై మక్తల్ ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో సాయిగంగా మినరల్ వాటర్ యాజమాన్యం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సేవా దృక్పదంతో పాటు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సాయిగంగా వాటర్ ప్లాంట్ యాజమాన్యం రాకేష్, రామ్ కిరణ్‌లతోపాటు ఉపాధ్యాయులు విదుర్‌కుమార్, జి.బాబు,వరుణ్‌కుమార్, మారుతి, నరేష్, పరవురాం, శివరాజ్, గోపాల్, సతీష్, గోపాల్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దమగ్నాపూర్‌లో హాత్ సే హాత్ జోడోయాత్ర

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం, దమగ్నపూర్ గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు హాత్ సే హాత్ జోడోయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఏక కాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ, 500లకే సిలిండర్, ఇంట్లో పెన్షన్ అర్హత కలిగిన ఇద్దరికి రూ. 5 వేల పెన్షన్ ఇస్తుందని ప్రచారంలో భాగంగా ప్రజలకు వివరించారు.గ్రామంలో గడప గడపకు వెళ్లి రాహుల్‌గాంధి సందేశాన్ని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను, కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను దమగ్నాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎ. మధుసూదన్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు పి.బుచ్చిరెడ్డి, బ్రహ్మయ్య,టి.శ్రీనివాస్‌రెడ్డి,చిన్నన్నగౌడ్, టి. కిష్టారెడ్డి, కథల్, వెంకటేషచారి,రాజు పాల్గొన్నారు.



దమగ్నాపూర్‌లో కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

## ఉచిత మధుమేహ శిబిరానికి అపూర్వ స్పందన




**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట టౌన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం సత్యనారాయణ చౌరస్తా నుండి ఆర్టీసి డిపో వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసి డిపోలో కార్మికులకు బస్టాండ్‌లో ప్రయాణీకులకు 110 మందికి ఉచితంగా మధుమేహంతో పాటు రక్తపోటు పరీక్షలు నిర్వహించి మిల్లెట్స్ పంపిణీ చేశారు. అంతకు ముందు మధుమేహ శిబిరాన్ని డిస్ట్రిక్ లయన్స్ క్లబ్ గవర్నర్ హరి నారాయణ భట్టడ్, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి ప్రారంభించి వారు మాట్లాడుతూ దురలవాట్లకు దూరం ఉండి వ్యాయామం, యోగ చేయటం అలవర్చుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులుసరాఫ్ నాగరాజు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరి నారాయణ్‌భట్టడ్‌లను సత్కరించారు. కార్యక్రమంలో డిపో సూపరింటెండెంట్ పి. నరేందర్, మున్సిపల్ కౌన్సిలర్ అమ్మపల్లి శీరీష, రెడ్‌క్రాస్ జిల్లా కోశాధికారి డా.మదన్‌మోహన్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా.మధుసూదన్‌రెడ్డి,లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డా.మధుసూదన్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సభ్యులు అమ్మపల్లి చెన్నారెడ్డి,జౌన్నల సుభాష్, ఆత్మరామ్, ఎడికె నందుపటేల్, లయన్స్‌క్లబ్ సభ్యులు మధూదన్‌రెడ్డి, సత్య నారాయణరెడ్డి, తిరుమలేష్, అరకంచి రవి, బోయలక్ష్మణ్ పాల్గొన్నారు.

## వైద్యులు ప్రాణదాతలు



డాక్టర్లను సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** సమాజ సేవలో వైద్యుల పాత్ర ముఖ్యమని కరోనా విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకు సేవలందించిన వైద్యులు ప్రాణదాతలని లయన్స్‌క్లబ్ గవర్నర్ హరి నారాయణ్‌బట్టడ్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సాయి విజయ కాలనీలో జిల్లాలోనే నంబర్ వన్ జనరల్ ఫిజిషియన్ డయాబెటలిజిస్ట్ డా. గందె కార్తీక్, సూర్యకాంత్ ఘలేలను శాలువా, బొకే జ్ఞాపికలతో సత్కరించారు. అనంతరం మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాయివిజయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గందె ఉమాకాంత్, సుధాకర్‌గౌడ్,సాకేత్ భట్టడ్,అజ్మతుల్లఖాన్, జొన్నల సుభాష్, చిట్టెం మాధవరెడ్డి, గుర్నాథ్‌గౌడ్,పోషల్ వెంకట్రాములు, కెంచి రాజు, ప్రవీణ్,రమేష్, సత్యపాల్, గాయకుడు మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడు

● తల్లిదండ్రులకు అప్పగించిన సిఐ సీతయ్య



బాలున్ని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న సిఐ

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రం రాయచూర్‌కు చెందిన 6 సంవత్సరాల బాలుడు బావోజీ జాతరకు కుటుంబంతో కలిసి వచ్చి తప్పిపోయి ఏడుస్తుంటే అక్కడే విధుల్లో ఉన్న పోలీసులు గమనించి పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి మైక్‌లో అనౌన్స్‌మెంట్ చేసి మక్తల్ సిఐ సీతయ్య వారి తల్లిదండ్రులకు బాలున్ని అప్పగించారు. తమ బాలుని అప్పగించినందుకుబాలుడి తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త బస్టాండ్ నిర్మాణ పనుల పరిశీలన

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ నిర్మాణ పనులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కెసిఆర్ సహకారంతో కొత్త బస్టాండ్ ఆధునిక హంగులు, అన్ని సౌకర్యాలతో ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులు చేయాలని కోరారు. త్వరగా బస్టాండ్ నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రయాణీకులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, కౌన్సిలర్ శ్రీను, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భగీరథ వంశీ, హరీష్ పాల్గొన్నారు.



బస్టాండ్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

# యువతకు అండగా ఎంపీపీ తూడి మేఘారెడ్డి

● ప్రపంచస్థాయి కరాటె పోటీలకు వెళ్లే క్రీడాకారుడికి అండగా నిలిచిన పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి



క్రీడాకారుడిని సన్మానిస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** వనపరినత మండల పరిధిలోని చిమనగుంటపల్లి గ్రామానికి అనుసంధానమైన తూర్పు తాండాకు చెందిన విలాస్ అనే యువకుడు ప్రపంచస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యాడు. ఆర్థిక స్థోమతలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయువకుడికి నేనున్నానంటూ అండగా నిలిచాడు ఎంపీపీ తూడి మేఘారెడ్డి. క్రీడాకారుడి తల్లిదండ్రులు వలస కూలీలు ముంబైలో మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తన కుమారుడు విలాస్ తమలాగా కాకూడదని ఉన్నత చదువులు చదివించారు. విద్యార్థి చదివే క్రమంలో కష్టపడి నేర్చుకున్న కరాటే యుద్ధ విద్య ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిపెట్టింది. వరంగల్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలువగా, మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయికి ఎంపికై అక్కడ ప్రథమ స్థానంలో నిలిచాడు. అక్కడి నుండి గోవాలో నిర్వహించిన ఏషియన్ గేమ్స్‌లో కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి నేడు ప్రపంచ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ప్రపంచ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి ఆర్థిక స్థోమతలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో విషయం తెలుసుకున్న పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి ఆ క్రీడాకారుడికి ఆపన్నహస్తాన్ని అందించాడు. మలేషియాలో నిర్వహించే ఈ క్రీడ పోటీలకు కావాల్సిన ఫ్లైట్ టికెట్స్(రాను పోను) లతో పాటు మలేషియాలో ఉండేందుకు అకాడమిక్షన్ కూడా తానే భరిస్తానని ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా క్రీడాకారిడితో మాట్లాడుతూ నిరంభ్యంతరంగా నువ్వు పోటీల్లో పాల్గొని దేశ,రాష్ట్ర,జిల్లా,మండల, గ్రామస్థాయి వరకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. తల్లిదండ్రులు వలస కూలీలు అయిన తనకు ఎలాంటి ఆదేరువు లేదని ఇబ్బంది పడే తరుణంలో మీలాంటి గొప్ప మనసున్న మహానుభావులు నాకు ఇంత గొప్ప సహాయం చేసేందుకు ముందుకు వచ్చినందుకు మీకు రుణపడి ఉంటానని క్రీడాకారుడు మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులు ముంబైలో ఉండి ఇంటి దగ్గరే ఉంటూ కఠోర సాధన చేసిన ఈ కరాటే క్రీడాకారుడు మలేషియా వెళ్లలేడు అనుకున్న తరుణంలో గొప్ప మనసున్న మహారాజు మేఘారెడ్డి సహాయం అందించడం మాతాండాకు గొప్ప వరమని తాండా వాసులు ఎంపీపీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండొ మాజీ అధ్యక్షుడు సత్యరెడ్డి, నాయకులుతిరుపతి,వెంకటేష్,శివ యాదవ్ తాండా వాసులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు ఓబిసి, ఇంటింటికి బిజెపి కార్యక్రమం



ఇంటింటి ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు

**ధరూర్,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ధరూర్ మండల బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు కబీర్‌దాస్ నర్సింహులు చేతుల మీదుగా పల్లెపల్లెకు ఓబిసి, ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం క్రిష్ణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి గద్వాల అసెంబ్లీ కన్వీనర్ టపాల రామాంజనేయులు పాల్గొన్నారు. అనంతరం పల్లె పల్లెకు ఓబిసి, ఇంటింటికి బిజెపి కరపత్రాలను పంచి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కబీర్‌దాస్ నర్సింహులు మాట్లాడుతూ మనభారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ బిసిలకు చేకూర్చిన ప్రయోజనాలు ప్రజలకు తెలపడం కొరకు ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు పల్లె పల్లెకు ఓబిసి ఇంటింటికి బిజెపి కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మొదటిసారి కేంద్రం మంత్రివర్గంలో 27 మంది ఓబిసిలకు మోడీ కల్పించారు, వీరిలో ఐదుగురు కేబినెట్ ర్యాంక్‌లో ఉన్నారు. దేశానికి ఒక బిసి నాయకుడిని ప్రధానిగా చేసింది. రాష్ట్రంలో బిసిలకు సముచిత నాయకత్వం ఇచ్చింది.బిజెపి,తెలంగాణ బిసిలఆశలు, ఆశయాలు రాజ్యాధికారం, ఆత్మగౌరవాన్ని కాపాడాలని అది డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సాధ్యమని అన్నారు.కార్యక్రమంలో ధరూర్ మండల అధ్యక్షులు రాజేష్ అయ్యా, బిజెపి ఓబిసిమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు దేవదాస్ నాయుడు, అనిల్, సామాజిక న్యాయ వారోత్సవ కమిటి మెంబర్ తుమ్మల నర్సింహులు, బిజెపిజిల్లా ఉపాధ్యక్షులుకిష్టన్న,ఓబిసి మోర్చాజిల్లా సెక్రెటరీ నర్సింహులు పాల్గొన్నారు.

# బిజెవైఎం రాష్ట్రశాఖ ఆదేశానుసారం న్యాయ వారోత్సవాలు



సహపంక్తి భోజనంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**ధరూర్,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** బిజెవైఎం రాష్ట్రశాఖ ఆదేశానుసారం, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ సూచన మేరకు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ యువమోర్చా సేవా సామాజిక న్యాయ వారోత్సవాలలో భాగంగా ధరూర్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు డివై రాములు ఆధ్వర్యంలో సేవా బస్తీ,సహపంక్తి భోజనకార్యక్రమంలో పాల్గొన్న జోగులాంబ గద్వాల జిల్లా బిజెవైఎం అధ్యక్షులు మిర్జాపూర్ వెంకటేశ్వర్‌రెడ్డి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రరెడ్డి, గద్వాల అసెంబ్లీ కన్వీనర్ టపాల రామాంజనేయులు, బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు కబీర్‌దాస్ నర్సింహులు, మాజీ కౌన్సిలర్ తుమ్మల నర్సింహులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జమ్మిచెడ్ ఆనంద్, క్రిష్ణన్న, ధరూర్ మండల అధ్యక్షులు రాజేష్‌అయ్యా, బిజెపిమల్దకల్ మండల అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి,గద్వాల మండలఅధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిట పాల తరుణ్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు హేమకర్ పాల్గొన్నారు.

# వ్యాయామం, వాకింగ్‌తో సంపూర్ణ ఆరోగ్యం




ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్లు

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** వ్యాయామం నడక, మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా ఆహారంలో జాగ్రత్తలు పాటించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మెలగవచ్చని సీనియర్ సివిల్ జడ్జి, డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ జి. శ్రీనివాసులు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చౌక్ బజార్ నుండి పట్టణంలోని డాక్టర్లు ర్యాలీ సత్యనారాయణ చౌరస్తా వరకు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి జి.శ్రీనివాసులు హాజరై ఆయన మాట్లాడుతూ డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ ఉపయోగాలను వివరిస్తూ ప్రజల మధ్యన అవగాహన సదస్సులతో చట్టాలు, హక్కుల గురించి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ ద్వారా న్యాయం అందుతుందన్నారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో కరోనా విపత్కర పరిస్థితుల్లో పట్టణ ప్రజలకు కోవిడ్ ఇంజక్షన్‌లను ఇచ్చి సేవలందించిన సిస్టర్ సువిశేషమ్మను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డా.మల్లికార్జున్, ఉపాధ్యక్షురాలు శైలజ మల్లికార్జున్, కార్యదర్శి జయచంద్రమోహన్, కోశాధికారి గీత విశ్వనాథ్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్, వైద్యులు రాంబాబు, మదన్‌మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాజేష్, పద్మకళ, సౌజన్య,అక్షిత, ప్రియాంక పాల్గొన్నారు.

## బండి సంజయ్ విడుదల పట్ల సంబరాలు



బిజెపి నాయకుల సంబరాలు

**కోయిల్‌కొండ,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ బెయిల్‌పై విడుదల పట్ల మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేనిపోని కేసులు పెట్టి బండి సంజయ్‌పై ఆరోపణలు చేసి అరెస్టు చేయడం సరికాదన్నారు. నిజాయితీగా ఉన్నందుకు బెయిల్ రావడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, బిజెవైఎం రాష్ట్రాలు లీగల్ సెల్ కన్వీనర్ కేశవ్ యాదవ్, అధ్యక్షులు కృష్ణ, వెంకటేష్, శ్రీకాంత్,చెన్నయ్య, కృష్ణా, ప్రభ, నాగరాజు,మహేష్, రాజు, బాలయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

## సగర ఫెడరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తా

● రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



సగర సంఘం నాయకులను సన్మానిస్తున్న మంత్రి

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** సగర సంఘం సంక్షేమం కోసం, సగర ఫెడరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మోడల తిరుపతయ్య సాగర్ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పడిన కమిటీ పరిచయం, సన్మాన కార్యక్రమం, సగరుల సమస్యలపై మంత్రి నిరంజన్ రెడ్డితో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాగర సంక్షేమం కోస, ఫెడరేషన్ ఏర్పాటు కోసం గ్రామాల్లో సగరుల కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం పలు హామీలు ఇచ్చారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడిన సగర పట్టణ కమిటీ అధ్యక్షుడు మురళి సాగర్, ప్రధాన కార్యదర్శి రావుల వెంకటేష్, కోశాధికారి చీర్ల ఆంజనేయులు, గౌరవ అధ్యక్షుడు పోతులపల్లిరాజు, చీర్ల పెద్దనాగులు, ఉపాధ్యక్షుడు చీర్ల శాంతన్న, మన్యం, గుంటి నారాయణ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం సలహాదారులు ఆర్.బి.ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు గుంటి వినోద్ సాగర్, సగర ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి సాగర్, పెబ్బేటి శ్రీనివాసులు,కౌన్సిలర్ సత్యనారాయణ సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాసులు,సగర ఉద్యోగులు సత్యంసాగర్, చీర్ల ఆనంద్, శ్రీను, రాములు, చీర్ల జనార్దన్, నాచనల్లి రాజు సాగర్, సురేందర్, సూగూరు బాలస్వామి, సూగూరు రాజు,చీర్ల గోపాల్, చిలుక బాలస్వామి, చీర్ల గోవర్ధన్, చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కొనగట్టుపల్లికి జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు

● సర్పంచ్ మానస బసిరెడ్డిని అభినందించిన మంత్రి
● రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచారంటూ కితాబు
● కొనగట్టుపల్లికి రూ. 30 లక్షల నజరానా ప్రకటించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ఫోన్‌లో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** సామాజిక భద్రతా అంశంలో జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైన మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం కొనగట్టుపల్లి గ్రామ సర్పంచ్ మానస బసిరెడ్డిని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. అందరిలో రొటీన్‌గా పని చేయడం కాదని భిన్నంగా ఉండాలనే ఆలోచన ఉన్నప్పుడే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయన్నారు. తన నియోజకవర్గం పరిధిలోని గ్రామానికి జాతీయ స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. కొనగట్టుపల్లికి జాతీయ అవార్డు వచ్చిందని సమాచారం అందిన వెంటనే మంత్రి శుక్రవారం గ్రామ సర్పంచ్ మానస బసిరెడ్డికి ఫోన్ చేశారు. జాతీయ అవార్డును కైవసం చేసుకోవడం ద్వారా రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైనందున ఈనెల 10వ తేదీన హన్వాడ మండలంలో జరిగే ఆత్మీయ సమ్మేళనంలో సర్పంచ్ సహా గ్రామానికి చెందిన పెద్దలను సన్మానిస్తామన్నారు. కొనగట్టుపల్లి గ్రామ పంచా యతీకి నజరానాగా రూ. 30లక్షల నిధులతో పెద్ద కమ్యూనిటి హాల్ నిర్మిస్తా మని,అదనంగా నిధులను కేటాయిస్తామని తెలిపారు. అన్ని గ్రామాలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇస్తున్నామని అయితే కొనగట్టుపల్లి లాంటి గ్రామ పంచాయతీలు మాత్రమే అత్యుత్తమంగా సేవలందించి జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావడం సంతోషించదగ్గ విషయమన్నారు.దేశవ్యాప్తంగా 27 గ్రామాలు ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికవ్వగా అందులో తెలంగాణ రాష్ట్రానికే 8 అవార్డులు వచ్చాయని ఇందులో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు రెండు అవార్డులు రాగా హన్వాడ మండల కొనగట్టుపల్లి గ్రామానికి సామాజిక భద్రత అంశంలో జాతీయస్థాయిలో ఉత్తమగ్రామ పంచాయతీఅవార్డు గర్వకారణమని అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**పాన్‌గల్,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బుగ్గపల్లి గ్రామానికి చెందిన కె.రంగస్వామికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం గ్రామ సర్పంచ్ రాజేశ్వరమ్మ, మాజీ జడ్పీటీసీ రామ్మూర్తి నాయుడు పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన రంగస్వామికి రూ.25,500 మంజూరయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆపద సమయంలో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయనిధి కిందచికిత్సకు తగినఆర్థిక సహాయం బాదితులకు అందిస్తుందని అన్నారు. చెక్కును మంజూరుకు కృషి చేసిన కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపసర్పంచ్ ఆంజనేయులు,డీలర్ నరసింహ, ఎస్ఎంసీ చైర్మెన్ కుమార్,వైస్ చైర్మెన్ రామకృష్ణ, బాలనాగయ్య, శేషన్న, ఆంజనేయుడు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పర్యటనకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా నిరసనలు

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** తెలంగాణకు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్రప్రభుత్వం నిరాకరిస్తూ, నిర్లక్ష్యం చేస్తూ వివక్షను ప్రదర్శిస్తూ తీవ్ర అన్యా యం చేస్తుందని సీపీఎమ్ జిల్లా కార్య దర్శి ఎండి.జబ్బార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి లాంటి సంస్థలకు పూర్తిగా ప్రైవేటీకరణం చేయడానికి పూనుకుంటుందని, తాజాగా సింగరేణిలో మరోసారి బొగ్గు గనుల వేలానికి నిర్ణయం తీసుకుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల న్నింటినీ ఒక్కొటిగా ప్రైవేటీకరణ చేసి కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకుకుట్రపన్నుతుందనిఅన్నారు. బయ్యారంఉక్కు, గిరిజన హార్టికల్చర్ యూనివర్సిటీలు, ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రం, ఖాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఊసే ఎత్తలేడంలేదన్నారు. యూపీఏ హయాంలో మంజూరైన ఐటీఐఆర్‌ను రద్దు చేసిందని అన్నారు. కృష్ణా జలాల పంపిణీ పంచాయితీపై రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేసి రెండు నదులను తన పరిధిలోకి లాక్కుదని అన్నారు. గిరిజన వెనకబడిన ప్రాంతాల అభివృద్దిని పూర్తిగా విస్మరించిందని, ఈ నేపథ్యంలో ప్రధానిమోదీ నేడు తెలంగాణ రాకను వ్యతిరేకిస్తూ జిల్లావ్యాప్తంగానిరసలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

**వీపనగండ్ల,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** డా.బీ.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల 13వ తేదీన వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రక్త దాన శిబిరాన్ని జయ ప్రదం చేయాలని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి డి.మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ మాసం మహనీయుల మాసంగా గుర్తించి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లాలోని అన్ని గ్రామాల్లో పూలే అంబేద్కర్ సందేశ్ యాత్ర నిర్వ హిస్తూ ప్రజలను చైతన్యపరచామని అన్నారు. దేశంలో రాజ్యాంగానికి మనువాద శక్తులతో పెనుప్రమాదం ఏర్పడిందని,రాజ్యాంగాన్ని రక్షించు కోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. దళితులపై జరిగే దాడులను అరికట్టాలని తెలిపారు. దళిత యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బంధు పథకాన్ని అమలుచేయాలని అన్నారు.

# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి

● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
● ఇఫ్తార్ విందలో పాల్గొన్న ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని బుందపేట మసీదులో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన నమాజ్‌లో ముఖ్య అతిథులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు, కులాలకు సీఎం కెసిఆర్ సమాన ప్రోత్సాహం అందరికి ఎల్లప్పుడు ఉంటుందని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో కఠినంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులు అందరు సమానంగా ఉండాలని అందుకు అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని మన స్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు.ముస్లిం సోదర సోదరీమణులు, మైనార్టీ నేతలకు, మత పెద్దలకు గద్వాల ఎమ్మెల్యే రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి విజయ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాబర్,గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయిశ్యామ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఖలీల్, భగీరథవంశి, రఘునాయుడు, రమేష్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, రెహమాన్, వహీద్, రాజు, మైనార్టీ మత పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దు

● డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ

**లింగాల,ఏప్రిల్ 07 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం చేపట్టారు.ముందుగా గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ చేసిన అభివృద్ధి గురించి తెలుపుతూ గ్రామంలో గడప గడపకు వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏకకాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని భరోసా ఇచ్చారు. వంటగ్యాస్‌ను రూ. 500లకే ఇస్తామని హామీ ఇచ్చారు. పోడు భూములు ఉన్న రైతులకు పట్టాలిస్తామన్నారు. కార్యక్రమంలో రంగినేని శ్రీనివాస్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు కొత్తనాగేశ్వర్‌రావు, ఎంపిపి లింగమ్మ, వైస్ ఎంపిపి నారాయణ్‌గౌడ్, గ్రామ అధ్యక్షులు అచ్యుతారెడ్డి, వైస ప్రెసిడెంట్ వై.వెంకటస్వామి, డిప్యూటి సర్పంచ్ జనార్ధన్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డా. శ్రీనివాస్ రాథోడ్, మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్‌నాయక్, మండల కో ఆప్షన్ మెంబర్ షఫీ, లింగాల పట్టణ అధ్యక్షుడు పూజారి వెంకటయ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు రాజు, పార్టీ సీనియర్ నాయకులు భాగ్యభాయ్, జ్ఞానేశ్వర్‌రెడ్డి, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, దారారం మాజీ సర్పంచ్ శ్రీశైలం, ఎంపిటిసి లింగస్వామి, సురాపూర్ తిరుపతయ్య, కొండ్రెడ్డి అశోక్, దిలీప్, శంకరయ్య, స్వామి, సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, బాలయ్య, పూజారి భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు బుడ్డయ్యయాదవ్, ప్రసాద్, దస్తగిరి, రవి, గణేష్, రమేష్‌గౌడ్, లావణ్య శుభాన్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



హాత్ సే హాత్ జోడోయాత్రలో డా. చిక్కుడు వంశీకృష్ణ

# బిఆర్ఎస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం

**కెటిదొడ్డి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** గువ్వలదిన్నెలో జరిగిన ఘటనకు బిఆర్ఎస్‌కు సంబంధం ఏంటని, ఐదేళ్ల క్రితం చనిపోయిన అంజిరెడ్డి ఎలా దాడులు చేస్తాడు, ఈ ప్రజాస్వామ్య దేశంలో ఎవరు ఏ పార్టీకైనా పని చేయొచ్చు. అసత్య ఆరోపణలు మానుకోవాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉరుకుందు అన్నారు. తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఇలాంటి ఆరోపణలు చేస్తే సహించమని, బిఆర్ఎస్ పార్టీ కెటిదొడ్డి మండల అధ్యక్షుడు ఉరుకుందు హెచ్చరించారు. మండలంలోని గువ్వలదిన్నె గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి ఇంటిపై అంజిరెడ్డి అనే వ్యక్తికి దాడులు చేసినట్లు నడిగడ్డ హక్కుల పోరాట సమితి సభ్యులు అసత్య ఆరోపణలు చేస్తూ వాట్సాప్‌లో ఇతర సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. అన్ని కోణంలో సమాచారం తీసుకోగా అసలు అంజిరెడ్డిని వారి కుటుంబాల సభ్యులు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదని ఏనాడు కూడా పని చేయలేదని, అసలు అంజిరెడ్డి అనేవ్యక్తి చనిపోయి ఐదు సంవత్సరాలైందని తేలిందన్నారు. చనిపోయిన వ్యక్తివచ్చి ఎలా దాడులు చేస్తారని ఇది కేవలం ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక టిఆర్ఎస్ పార్టీ ఆదరణ చూడలేక ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా సరే ఏ పార్టలో అయినా ఎక్కడైనా తిరిగే హక్కు ఉందన్నారు. ఎవరికి కావాల్సిన పార్టీలో వారు తిరగొచ్చన్నారు. ఆ సిద్ధాంతాన్ని టిఆర్ఎస్‌పార్టీ ఆదరణ చూడలేక ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా సరే ఏ పార్టీలో అయినా ఎక్కడైనా తిరిగే హక్కు ఉందన్నారు. ఎవరికి కావాల్సిన పార్టీలో వారు తిరుగుతూ ఆ సిద్ధాంతాన్ని టిఆర్ఎస్ పార్టీ



మా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పాటిస్తారని తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు హనుమంతు, మండల నాయకులు యుగంధర్, కొండయ్య, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు పాడిపశువులు, వ్యవసాయానికి ప్రసిద్ధి

■ వ్యవసాయం అంటే సమిష్టి శ్రమ
■ పాడి ఆగినా, కాడి ఆగినా లోకం ఆగిపోతుంది
■ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి





వృషభరాజుల పోటీలను ప్రారంభిస్తున్న వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండల కేంద్రంలోని కోదండరామస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు హాజరై, జాతరలో తినుబండారాలు కొనుగోలు చేసి, ఎద్దుల బండలాగుడు పోటీలను వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ప్రతి ఏటా ఇలాంటి సంబరాలు నిర్వహించి వ్యవసాయ సంస్కృతి, పని సంస్కృతిని ప్రోత్సహించాలన్నారు. ఎవరు ఎన్ని కోట్లు సంపాదించినా తినేది ఆహారమే అది రావాల్సింది వ్యవసాయం నుండి, ఈ మట్టి నుండే అన్నారు. పాలమూరు పాడిపశువులు, వ్యవసాయానికి ప్రసిద్ధి అని వ్యవసాయం అంటే సమిష్టి శ్రమ అన్నారు. పాడి ఆగినా, కాడి ఆగినా లోకం ఆగిపోతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోకలిసి పాలమూరు నష్టపోయిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయానికి ఇచ్చిన ప్రాధాన్యంతో పల్లె సీమలు పాడిపంటలు, పశువులు, గొర్రెలు, మేకల వంటి జీవాలతో వర్ధిలుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని వ్యవసాయ రంగ స్వరూపం మారడంతో గ్రామీణ సంబరాలకు ఆదరణ పెరిగిందన్నారు. అనంతరం స్థానిక మజీద్‌లో ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందుకు మంత్రి హాజరయ్యారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి



తినుబండారాలను కొనుగోలు చేస్తున్న మంత్రి



మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

**లింగాల,ఏప్రిల్ 07 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ ఆవరణలో ప్రయాణీకులు, ప్రజల కోసం దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని లింగాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డా. శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబ్కేర్ కూడలి వద్ద ధారారం గ్రామానికి చెందిన కీ.శే రాత్లవత్ రాములు జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు డా. శ్రీనివాస్ రాథోడ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజల కోసం ప్రయాణీకుల దాహార్తిని తీర్చుటకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నార. ప్రజలు చలివేంద్రం ద్వారా దాహార్తిని తీర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య,విష్ణు, భాస్కర్, దిలీప్, దస్తగిరి, రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




చలివేంద్రాన్ని ప్రారంభించిన డా. శ్రీనివాస్ రాథోడ్, నాయకులు